మెయిన్
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 8
సంచిక : 11
పేజీలు : 3
శనివారం 26 జులై, 2025
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## ఒక్కొక్కరి బొక్కలు ఇరుగుతాయ్..

- ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు మాస్ వార్నింగ్

**టీ మీడియా, జులై 25,మంచిర్యాలబ్యూరో :**



జిల్లా ఫారెస్ట్ అధికారులకు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు వార్నింగ్ ఇచ్చారు. ఎఫ్‌డీపీటీ శాంతారాంతో పాటు ఫారెస్ట్ సిబ్బంది ప్రజలను వేధిస్తున్నారని వెడ్మ బొజ్జు మండిపడ్డారు.నా ఓపిక నశిస్తే ఒక్కొక్కరి బొక్కలు ఇరుగుతాయ్. సిరిచెల్మ, ముల్తానీ రైతుల తరహా ఫారెస్ట్ సిబ్బందిపై దాడులు చేస్తాం. దానికి నేనే ముందుండి నాయకత్వం వహిస్తా. అటవీశాఖ అధికారులు అత్యుత్సాహం ప్రదర్శిస్తే ఊరుకోము.కవ్వాల్ నుంచి టేకు, ఇసుక, కట్టే ఎక్కడెక్కడికి వెళ్తుందో నాకు అన్ని తెలుసు. పోడు భూములను వదులుకొనే ప్రసక్తే లేదు. జీవో.49 అమలు అయితే నేనే రాజీనామా చేస్తా. నా ఇలాఖాలో ఇష్టమొచ్చినట్టు చేస్తానంటే ఊరుకునేది లేదు" అని వార్నింగ్ ఇచ్చారు.జన్నారం సామాజిక సాధన సమితిపై సైతం వెడ్మ బొజ్జు ఆగ్రహం వ్యక్తం చేశారు. "జనాలను ఇబ్బంది పెట్టేలా ఎందుకు బంద్ లు చేస్తున్నారు? ఎవరో చెప్పింది విని జన్నారం బంద్ కి పిలుపునిస్తారా? బంద్ నాటకం బీఆర్ఎస్ పార్టీదే. జనాలను ఇబ్బంది పెట్టడం తప్ప బంద్‌తో ఒరిగేదేమీ లేదు" అని అన్నారు.

### నాలుగు రోజులు

# దబిడి దిబిడే..

## తెలంగాణ, ఏపీలో భారీ వర్షాలు

## పలు ప్రాంతాల్లో కుండపోత వర్షం

## వాతావరణ శాఖ హెచ్చరికలు











**టీ మీడియా, జులై 25, హైదరాబాద్ బ్యూరో :**

తెలంగాణలో వర్షాలు దంచికొడుతున్నాయి. పలు ప్రాంతాల్లో కుండపోత వర్షం కురుస్తోంది. నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలతో లోతట్టు ప్రాంతాల్లోకి వర్షపు నీరు చేరింది. వాంగులు వంకలు పొంగిప్రవహిస్తున్నాయి. దీంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అయితే, రాష్ట్రంలో మరో 4 రోజులపాటు వర్షాలు దంచికొడతాయని వాతావరణ శాఖ తెలిపింది. కొన్ని జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు పడుతాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది.ఎ రాగల నాలుగురోజులు రాష్ట్రంలో తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. వాయుగుండం ప్రభావంతో రాష్ట్రంలో 4 రోజులు వర్షాలు కురుస్తాయని విశాఖ వాతావరణ అధికారి జగన్నాథకుమార్ తెలిపారు. కోస్తా జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. ఉత్తర కోస్తా పరిధిలోని పోర్టులకు మూడో ప్రమాద హెచ్చరిక, దక్షిణ కోస్తా పోర్టులకు ఒకటో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. తీరం వెంట 45 నుంచి 55 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని మత్యకారులు ఎవరూ వేటకు వెళ్లవద్దని సూచించారు.ఖమ్మంతోపాటు మున్నేటికీ ఎగువ ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తోండటంతో మున్నేరుకు వరద ప్రవాహం కొనసాగుతోంది. శుక్రవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జయశంకర్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, హన్మకొండ, జనగాం, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది.రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు చురుకుగా కదులుతుండటంతో జోరుగా వర్షాలు కురుస్తున్నాయి. తెలంగాణ వ్యాప్తంగా సగటున 2.53 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. మరోవైపు ఉత్తర బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రాంతంలో గురువారం ఉదయం ఉపరితల ఆవర్తనం విలీనమైంది. దీంతో వచ్చే రెండు రోజులు రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. శుక్రవారం అదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, వరంగల్, హనుమకొండ, జనగామ, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలుకురిసాయి. . ఈ మేరకుఎల్లో అలర్ట్ జారీ చేసింది.శనివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి, ఖమ్మం, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఆది, సోమ వారాల్లోనూ రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.భారీ వర్షాల నేపథ్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. భారీ వర్షాలు నమోదైన ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని, లోతట్టు ప్రాంతాల్లో తగిన సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

### మంత్రి అనిత సమీక్ష

బంగాళాఖాతంలో వాయుగుండం, భారీ వర్షాలపై హెూం, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి అనిత సమీక్ష నిర్వహించారు. వాయుగుండం ఈ రోజు (శనివారం) పశ్చిమ బెంగాల్?ను ఆనుకుని ఉన్న బంగ్లాదేశ్ తీరాలను తాకే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. విపత్తు నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్, సిబ్బందితో ప్రస్తుత పరిస్థితులపై మంత్రి అనిత ఆరా తీశారు. ఏపీ ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్ నుంచి మంత్రి అనిత స్వయంగా పరిశీలించారు. అత్యవసర సహాయక చర్యలకు కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1070, 18004250101 ఏర్పాటు చేసారు.ఆదివారం వరకు కోస్తాంధ్రలో అక్కడక్కడ భారీవర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సోమవారం వరకు మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లరాదని అధికారులు హెచ్చరికలు జారీ చేసారు. వర్షాలు, ఫ్లాష్ ఫ్లడ్ ప్రభావిత ప్రాంతాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. ప్రమాద హాట్ స్పాట్ల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని కలెక్టర్లకు సూచించారు. ఇరిగేషన్, ఆర్-బీ, పంచాయితీరాజ్ శాఖలతో సమన్వయ పరుచుకుని గండ్లు గుర్తించి చర్యలు తీసుకోవాలని తెలిపారు.

### హైదరాబాద్‌లో....

హైదరాబాద్‌తోపాటు నగర శివారు ప్రాంతాల్లో గత రెండ్రోజులుగా ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో జన జీవనం అస్తవ్యస్తంగా మారింది. ఈ వర్షాల కారణంగా ప్రజలు పలు సమస్యలు ఎదుర్కొంటున్నారు. మరోవైపు మరో రెండ్రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశముందని ఇప్పటికే వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇక వర్షం.. కొంత సేపు ముసురులా.. మరికొంత సేపు భారీగా కురవడంతో పలు కాలనీలు నీట మునిగాయి. అలాగే రహదారులపైకి సైతం భారీగా నీరు వచ్చి చేరింది. దీంతో నగరపాలక సంస్థ, హైడ్రా, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు అప్రమత్తమయ్యాయి.

### విద్యుత్ సరఫరాలో అంతరాయం..

ఇక భారీ వర్షాలతో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. వివిధ ప్రాంతాల్లో కొన్ని గంటలపాటు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో.. ఫ్యూజ్ ఆఫ్ కాల్‌కు ఫోన్ చేసినా.. స్పందన కరువైందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా.. జంట నగరాల శివారు ప్రాంతంలోని జలాశయాల నీటి మట్టం భారీగా పెరిగింది. మరోవైపు హుస్సేన్ సాగర్ నీటిమట్టం క్రమక్రమంగా పెరుగుతోంది. దీంతో దిగువనున్న ప్రజలు తీవ్ర భయాందోళన చెందుతున్నారు.

### ఏపీలో....

వాయుగుండం ప్రభావంతో రాష్ట్రంలో 4 రోజులు వర్షాలు కురుస్తాయని విశాఖ వాతావరణ అధికారి జగన్నాథకుమార్ తెలిపారు. కోస్తా జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. ఉత్తర కోస్తా పరిధిలోని పోర్టులకు మూడో ప్రమాద హెచ్చరిక, దక్షిణ కోస్తా పోర్టులకు ఒకటో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. తీరం వెంట 45 నుంచి 55 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని మత్యకారులు ఎవరూ వేటకు వెళ్లవద్దని సూచించారు.ఉత్తరాంధ్రలోశనివారం అక్కడక్కడ ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు, మిగిలిన ప్రాంతాల్లో తేలికపాటి వానలు పడతాయని వాతావరణ విభాగం అంచనా వేసింది. అల్పపీడనం ప్రభావంతో శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, పల్నాడు, కాకినాడ, కృష్ణా తదితర జిల్లాల్లో వర్షాలు పడతాయని తెలిపింది.



## కాస్త సంపాదించుకుంటాం సార్

- ఫోకల్ పోస్టింగ్‌ల కోసం కొత్త ఎస్సైల ఒత్తిళ్లు
- తీవ్రంగా పరిగణిస్తున్న ఉన్నతాధికారులు

**టీ మీడియా, జులై 25, హైదరాబాద్ బ్యూరో:**

హైదరాబాద్‌లో పోలీస్ పోస్టింగ్ అంటేనే కాసుల వర్షం. అందులోనూ కాసులు కురిపించే పోస్టులు అయితే మాత్రం ఎంత సొమ్ము వెచ్చించి అయినా సరే వారు అనుకున్న ఠాణాలకు బదిలీలు చేయించుకుంటారు. ఇప్పుడు కొందరు ఎస్సైల తీరు ఇలానే ఉంది. ప్రోహిబిషన్? గడువు ముగియక ముందే బదిలీల వేటలో పడ్డారు. ఫోకల్? పోస్టింగ్? కోసం అధికార ప్రతినిధులకు కాసులు కురిపిస్తున్నారు. ఇది ఆ నోటా ఈ నోటా చేరి ఇప్పుడు ఉన్నతాధికారుల దృష్టికి చేరడంతో ప్రొబేషన్? కాకముందే ఇలా చేయడంపై తీవ్రంగా పరిగణిస్తున్నారు.

**పోస్టింగుల కోసం కాల్స్? చేయిస్తున్న ప్రజాప్రతినిధులు**

రాష్ట్ర రాజధానిలో కొత్తగా విధుల్లో చేరిన కొందరు ప్రొబెషనరీ ఎస్సైల తీరు చర్చనీయాంశంగా మారింది. పోలీసు శాఖలో చేరి సంవత్సరం గడవక ముందే ఫోకల్ పోస్టింగ్‌ల కోసం ప్రజాప్రతినిధులతో పైరవీలు చేయించడం తెలుసుకుని అంతా షాక్? అవుతున్నారు. 2023 బ్యాచ్‌కు చెందిన కొందరు ఎస్సైలు పోస్టింగుల కోసం ఎంపీలు, ఎమ్మెల్యేలతో ఉన్నతాధికారులకు ఫోకల్ పోస్టింగ్?ల కోసం ఫోన్లు చేయిస్తున్నారు. కనీసం ప్రొబేషన్ పూర్తవక ముందే పైరవీలు చేయించడాన్ని అధికారులు తీవ్రంగా పరిగణిస్తున్నారు. ఇలా సిఫారసు చేయించిన వారిని పోలీస్ బాస్‌లు తీవ్రంగా మందలించినట్లు తెలుస్తోంది.

**పనితీరు నివేదికే ఆధారం**

రాష్ట్రవ్యాప్తంగా 2022లో 547 ఎస్సై, ఏఎస్సై పోస్టుల కోసం నియామక నోటిఫికేషన్? జారీ చేశారు. వీటిలో 401 ఎస్సై పోస్టులు సివిల్ విభాగానికి చెందినవే. వీరిని 2023 బ్యాచ్ ఎస్సైలుగా పరిగణిస్తారు. వీరికి శిక్షణ 2024 సెప్టెంబరులో పూర్తవగా, రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ యూనిట్లకు కేటాయించారు. వీరికి మొదట ఆరు నెలల ప్రాక్టికల్ ట్రైనింగ్ ముగిసింది. ఇందులో భాగంగా పోలీస్‌స్టేషన్‌లో అన్ని రకాల బాధ్యతల్ని దగ్గరుండి నేర్చుకుంటారు. ఇది పూర్తయ్యాక ఏడాది పాటు ప్రొబేషన్ ఉంటుంది. ప్రొబేషన్ కాలం అయినప్పటికీ ఉన్నతాధికారుల పర్యవేక్షణలో కేసుల దర్యాప్తు చేస్తారు. వీరి పనితీరు, కేసులు ఛేదించిన విధానం, ప్రవర్తన ఇలా అన్నింటినీ పరిగణనలోకి తీసుకుని ఉన్నతాధికారులు ఓ నివేదిక రూపొందిస్తారు. దానిమీదే వీరి భవితవ్యం ఆధారపడి ఉంటుంది.

**ఉన్నతాధికారులతో సిఫారసు**

15 రోజుల కిందట ప్రొబేషనరీలో భాగంగా 3 కమిషనరేట్లలో వివిధ విభాగాల్లో కొందరికి పోస్టింగులు ఇచ్చారు. ఈ క్రమంలోనే కొందరు ఎస్సైలు అడ్డదారులు తొక్కారు. ఫలానా ఠాణాలో పోస్టింగ్ కావాలంటూ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతి నిధులతో ఉన్నతాధికా రులకు సిఫారసు చేయించారు. ప్రాక్టికల్ ట్రైనింగ్‌లో వివిధ పోలీస్? స్టేషన్?లలో పరిస్థితుల్ని గమనించిన తర్వాత ప్రొబేషనరీలు ప్రాక్టికల్ పోస్టింగ్ కోసం సిఫారసు చేయించినట్లు తెలుస్తోంది.

**వారిని బదిలీ వీరికి పోస్టింగ్**

నగర శివారులో భూ తగాదాలు ఎక్కువగా ఉండే పోలీస్? స్టేషన్?లో ముగ్గురు కొత్త ఎస్సైలకు పోస్టింగ్ దక్కింది. వీరంతా ప్రజాప్రతినిధుల సిఫారసుతోనే పోస్టింగ్ ఇప్పించుకున్నట్లు సమాచారం. వీరి కోసం అక్కడున్న సీనియర్ ఎస్సైలను మరో చోటుకు బదిలీ చేసి వీరికి పోస్టింగ్ ఇవ్వాల్సి వచ్చింది. ప్రొబేషనరీల తీరును ఓ కమిషనరేట్ ఉన్నతాధికారి తీవ్రంగా పరిగణించారు. సిఫారుసులు చేసిన వారందరి జాబితాను తయారు చేసి హెచ్చరించినట్లు సమాచారం. ఫోకల్? పోస్టింగ్?ల కోసం ప్రయత్నిస్తున్న ప్రొబేషనరీ ఎస్సైలను ఇప్పుడే చూస్తున్నామని అధికారులు చెబుతున్నారు.



# ఓటీటీలపై కేంద్రం నిషేధం

## అశ్లీల చిత్రాల ప్రసారం

**టీ మీడియా, జులై 25, ఢిల్లీ బ్యూరో:**

ఓటీటీ వేదికల్లో విచ్చలవిడిగా అందుబాటులో ఉంటున్న అశ్లీల కంటెంట్‌ను కట్టడి చేసేందుకు కేంద్రం కఠిన చర్యలు చేపట్టింది. అశ్లీల చిత్రాలను ప్రసారం చేస్తున్న 25 ఓటీటీలు, స్ట్రీమింగ్ వేదికలపై వేదికలపై నిషేధం విధించింది. అందులో ఉల్లు, ఏఎల్‌టీటీ సహా కొన్ని యాప్‌లు, వెబ్‌సైట్లు ఉన్నాయి. ఈ మేరకు కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వశాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. భారతీయ చట్టాలను ఉల్లంఘించే కంటెంట్‌ను ప్రసారం చేస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించింది.ఆయా వెబ్‌సైట్లను కనిపించకుండా చేయాలని దేశంలోని అన్ని ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లకు ఆదేశాలు జారీ చేసింది. ఉల్లు, ఏఎల్‌టీటీ, బిగ్ షాట్స్, దేశీఫ్లిక్స్, గులాబ్ యాప్ వంటివి పలుమార్లు నిబంధనలను ఉల్లంఘించి అశ్లీల కంటెంట్‌ను ప్రసారం చేస్తున్నట్లు గుర్తించామని కేంద్రం తెలిపింది. అందుకే వాటిపై చర్యలు తీసుకున్నట్లు కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఓటీటీ ప్రసార యాప్‌లు, వాటి సర్వీస్ ప్రొవైడర్లు తాము ప్రసారం చేసే కంటెంట్‌పై బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఈ సందర్భంగా సూచించింది.

**కేంద్రం తొలగించిన యాప్స్, వెబ్‌సైట్స్ ఇవే**

ఉల్లు, ఏఎల్‌టీటీ, దేశీఫ్లిక్స్, బిగ్ షాట్స్, బూమెక్స్, నవరస లైట్, గులాబ్ యాప్, కంగన్ యాప్, బుల్ యాప్, జల్వా యాప్, వావ్ ఎంటర్‌టైన్‌మెంట్, లుక్ ఎంటర్‌టైన్‌మెంట్, హిట్‌ప్రైమ్, ఫినియో, షోఎక్స్, సోల్ టాకీస్, అడ్డా టీవీ, హాట్‌ఎక్స్ వీఐపీ, హల్‌చల్ యాప్, మూడ్‌ఎక్స్, నియాన్‌ఎక్స్ వీఐపీ, ఫ్యుగి, మోజ్‌ఫిక్స్, ట్రైఫ్లిక్స్

ఇటీవల జాతీయ మహిళా కమిషన్‌తో పాటు పలువురు రాజకీయ నాయకులు ఉల్లు ప్లాట్ ఫామ్‌పై మండిపడ్డారు. మే నెలలో బిగ్ బాస్ మాజీ కంటెస్టెంట్ అజాజ్ ఖాన్ నటించిన హౌస్ అరెస్ట్ వెబ్ సిరీస్‌కు చెందిన ఒక క్లిప్ అసభ్యకరమైన కంటెంట్?తో ఉండడంతో వైరల్ అయింది. దీంతో ఓటీటీ ప్లాట్‌ఫామ్ ఉల్లు విమర్శలకు గురైంది. శివసేన ఎంపీ ప్రియాంక చతుర్వేదితో సహా పలువురు నాయకులు ఆ కంటెంట్?ను ఖండించారు.ఉల్లు, ఆల్ట్ బాలాజీ వంటి యాప్‌లు అశ్లీల కంటెంట్ ప్రదరిస్తున్నామంత్రిత్వ శాఖ నిషేధం నుంచి తప్పించుకోగలిగాయని నేను స్టాండింగ్ కమిటీలో లేవనెత్తాను. నేను ఇప్పటికీ వారి సమాధానం కోసం ఎదురు చూస్తున్నాను" అని ఆమె తెలిపారు. ఆ తర్వాత జాతీయ మహిళా కమిషన్ కూడా ఆ సిరీస్‌ను సుమోటోగా స్వీకరించింది. పూర్తి నిషేధంతో సహా నియంత్రణ చర్యలకు డిమాండ్ చేసింది. ఇప్పుడు కేంద్రం ఆ యాప్‌పై కొరడా ఝుళిపించింది.

# పోలీసులపై కేసుల విచారణలో జాప్యం

- ఎంతైనా మనోళ్లేననా..?




**టీ మీడియా, జులై 25,-హైదరాబాద్ బ్యూరో:** ఎవరైనా పోలీస్? స్టేషన్?కు న్యాయం జరుగుతుందనే వెళతారు. కానీ కొన్ని ఠాణాల్లో జరిగే తీవ్ర జాప్యం వల్ల అమాయకులు నష్టపోతున్నారు. వారికి జరగాల్సిన న్యాయం అనేది నిందితులకు జరగడంతో ఏం చేయాలలో తెలియక అయోమయానికి గురవుతున్నారు. వీరిలో కొంతమంది పోలీసులు డబ్బులకు కక్కుర్తిపడితే, మరికొందరు మహిళల వ్యామోహంలో పడి ఇలాంటి పనులకు రెడీ అవుతున్నారు. ధైర్యం చేసి ముందుకు వచ్చిన బాధితులు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేయడంతో కొన్ని మాత్రమే బయటకు వస్తున్నాయి. ఇంకా ఇలా పరువు పోతుందని ఫిర్యాదులు చేయకుండా ఉన్నవాళ్లు ఎంతో మంది ఉన్నారు. ఇలాంటి పోలీస్? అధికారులపై విచారణ చేయడంలో జాప్యం జరుగుతుందని తెలుస్తోంది. అయితే ఇలాంటి సంఘటనలు ఇప్పుడు తెలుసుకుందాం. చొప్పదండికి చెందిన ఓ వ్యక్తి మహిళా సీఐ వల్లనే తాను ఆత్మహత్య చేసుకుంటున్నానని వీడియో కాల్ చేసి చనిపోయారు. దీంతో ఈనెల 13న ఆ సీఐపై ఆత్మహత్యకు ప్రేరేపించడంతో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైంది. సీఐ పాత్రపై ఉన్నతాధికారులు విచారణకు ఆదేశించారు. ఎఫ్ఐఆర్‌లో ఏ7గా సీఐ పేరును నమోదు చేసినట్లు పేర్కొంది. సీఐపై చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు కోరుతున్నారు. వారి తరఫున నవజీవన్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేశారు. అయినా ఇప్పటి వరకు ఈ కేసు విచారణలో, బాధ్యులపై ఎలాంటి చర్యల కానీ, ఎలాంటి కదలిక లేదు.

కరీంనగర్? జిల్లాలో ఓ సీఐతో ఓ వ్యక్తి మాట్లాడిన ఆడియో సంభాషణ ఆరు నెలల కిందట సోషల్? మీడియాలో వైరగా మారింది. ఆ సీఐకి రూ.3 లక్షలు ఇచ్చినా కేసు ఎలా నమోదైంది. ఆ ఆడియోలో బాధితుడు సీఐతో వాగ్వాదానికి దిగిన మాటలో దానిలో వినిపించాయి. దీని కారణంగా పోలీసు ఉన్నతాధికారులు విచారణకు ఆదేశించారు. ఆ శాఖలో ఒకట్రెండు రోజుల్లో చర్యలు తప్పవని చర్చ జరిగింది. కానీ జరిగిన ఆ విచారణ కూడా మొక్కుబడిగానే జరిగిందన్న అభిప్రాయం వ్యక్తమైంది. సస్పెన్షన్ వేటు పక్కనపెడితే కనీసం బదిలీ కూడా చేయలేదు. గతేడాది గొర్రెలను దొంగతనంగా అమ్ముకున్నాడని ఓ వ్యక్తిని పోలీస్ స్టేషన్?లో చితక బాదారని ఎస్సైపై ఆరోపణలొచ్చాయి. ఉన్నతాధికారులు విచారణకు ఆదేశించినా ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. గత వేవిలో ఓ శిక్షణ ఎస్సై ఓ వ్యక్తిని కొట్టాడనే విషయంలోనూ మొదట్లో విచారణ జాప్యం అయ్యింది. బాధితుడు జాతీయ కమిషన్‌కు ఫిర్యాదు చేయడంతో బాధ్యులపై తాత్కాలిక చర్యలు చేపట్టినా ఇప్పటికీ విచారణ పూర్తి స్థాయిలో జరగలేదు.

**చర్యలుంటేనే :** పోలీసు శాఖకు మచ్చతెచ్చే విధంగా కొందరు వ్యవహరిస్తున్న తీరుపై అనుకున్న స్థాయిలో చర్యలు ఉండటం లేదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో ఫ్రెండ్లీ పోలీసులుగా ఉంటామనే మాటలు అటకెక్కుతున్నాయి. ఎంతో ఆశతో కొందరు అధికారులు వారిని ఆశ్రయిస్తూ పోలీస్? స్టేషన్? మెట్లేక్కే వారి విషయంలో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. దూకుడుగా వ్యవహరిస్తున్న వారు శాఖకు తలవంపులు తెస్తున్నారు. ఇలాంటి సందర్భాల్లో ఉన్నతాధికారులకు కూడా ఇలాంటి సంఘటనలు ద్వారా తలనొప్పిగానే మారుతున్నాయి. వారు పైకి చర్యలు తీసుకుంటామంటున్నా శాఖకు అప్రతిష్ట అనే ఆలోచనతో లోలోపల మాత్రం అన్ని తప్పిదాలను కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారనే విమర్శలున్నాయి. ఇప్పటికైనా వాస్తవాలను పక్కాగా నిర్ధారించుకుని క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



## కేంద్రం యొక్క నిధులతో అభివృద్ధి చేస్తాం

**టీ మీడియా ,జులై 25 ,చిన్న చింతకుంట :**
భారత ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వం లో అభివృద్ధి లో భాగంగా గ్రామాలు కూడా అభివృద్ధి కావాలని ఎన్ ఆర్ జి ఎస్ ద్వారా రోడ్లకు డ్రైనేజీ లకు ఊహించని నిధులుకేటాయిస్తున్నారుదానిలో భాగంగా మోడీ నేతృత్వం లోని మన ఎంపీ గౌరవ నీయులు డీకే అరుణమ్మ సీసీ కుంట మండల బీజేపీ శాఖ అడిగిన వెంటనే రెండు కమ్యూనిటీ హాల్స్ మంజూరు చేయడం జరిగింది.ముదిరాజ్ %ు% వాల్మీకి కమ్యూనిటీకి ఒక్కొక్కటి 9 లక్షల విలువ గల నిధులు అనగా 18 లక్షలు నిధులు మంజూరు చేయడం జరిగింది. కావున ఎంపీ అరుణమ్మ కు బీజేపీ మండల శాఖ కృతజ్ఞతలు తెలుపు తున్నది. అదే విధంగా ఈ మండలం లో మోడీ నేతృత్వంలో ఎన్ ఆర్ జె ఎస్ నిధులనుంచి రోడ్లకు,డ్రైనేజీలు కు 20 కోట్లతో అభివృద్ధి కావడం జరిగింది. భవిష్యత్తు లో ఇంకా అభివృద్ధి దృష్టి లో ఉంచుకొని కేంద్రం ద్వారా ఎంపీ ల ద్వారా మరి కొన్ని నిధులు తెస్తామని బీజేపీ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి నంబి రాజు,అసెంబ్లీ కన్వీనర్ రమేష్, బీజేపీ మండల అధ్యక్షుడు దశరథ్ అన్నారు. ఈ సమావేశం లో ఆకుల అంజన్న, చంద్రుడూ,మనోహర్, లంకాల రవి,సురేందర్, నర్సింలు,నాగేష్,రాజమూరు చంద్రన్న, ఆవుల రాజు, గొల్ల బలన్న, శ్రీను,వికాస్,నరసింహా, రేషం చంద్రన్న,మామిళ్ళ మాసన్న,రాజేష్,శంకర్, గుజ్జుల శ్రీను,నాగరాజు, లక్ష్మన్ లు పాల్గొన్నారు.

## మాజి కౌన్సిలర్ విస్తృత పర్యాటన

**టీ మీడియా, పరకాల జులై 25, వరంగల్ బ్యూరో:**



పరకాల పట్టణము ఒకటో వార్డు ఎస్సి కొత్త కాలనీలోఉదయం పర్యటించి కాలనీలో నెలకొన్న సమస్యల గురించి కాలనీవాసులతో మాట్లాడుతూతెలుసుకుంటున్న మాజీ కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్. కాలనీవాసులు మాట్లాడుతూ కాలనీలో డ్రైనేజీలు తీయడం లేదని, ఇంటింటి చెత్త సేకరించడానికి స్వచ్ఛ ఆటో, ట్రాక్టర్ చాలా రోజుల నుండి రావడంలేదని, సానిటేషన్ పనులు సక్రమంగా జరిగేలా చూడాలని కాలనీ ప్రజలు మాజీ కౌన్సిలర్ కు తెలిపినారు. శానిటేషన్ పనులు సక్రమంగా జరిగేలా చూడాలని కమిషనర్ గారిని కోరిన మాజీ కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్. వర్షాకాలం దృష్ట్యా కాలనీవాసులు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, బ్లీచింగ్, పాగింగ్, కార్యక్రమాలు జరిగేలా చూడాలని కమిషనర్ గారిని మాజీ కౌన్సిలర్ కోరినారు.

## సీసీ రోడ్డు ప్రారంభోత్సవంలో కోలన్ హన్మంత్ రెడ్డి

**టీ మీడియా, జులై 25, మేడ్చల్:**



నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని మల్లంపేట్ మెయిన్ రోడ్ లో పాదచారులకు ఇబ్బంది పడుతున్నామని గత నేల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డిని సంప్రదించి విన్నపించగా సదరు అధికారులతో మాట్లాడి మునిసిపల్ ఫండ్స్ ద్వారా సీసీ రోడ్డు మంజూరు చేయించి . సీసీ రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి.అనంతరం బస్తి వాసులు హర్షం వ్యక్తం చేస్తూ శాల్వాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ పద్మ రావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రకాశ్ రావు శామీర్ పెట్, జి . మల్లేష్, జి . శ్రీను, హరివర్ధన్ రావు, రేవంత్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కొలన్ మనోజ్ రెడ్డి, కె .రాకేష్, అంజయ్య గౌడ్, ప్రభాకర్, నవీన్, వంశీ కృష్ణ, ఎండి తారే, రాజేష్ పాల్గొన్నారు.

## మాజీ డి.సి.సి.బి చైర్మన్ జయంతి

**టీ మీడియా, జులై 25 ,ఆత్మకూరు:**



మాజీ డి.సి.సి.బి చైర్మన్ వీరారెడ్డి జయంతి సందర్భంగా గవర్నమెంట్ హాస్పిటల్ నందు బ్రెడ్, పండ్లు పంచి వీరారెడ్డి చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. వీరారెడ్డి అభిమానుల మధ్య కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమానికివీరారెడ్డి తనయుడు నారాయణపేట జిల్లా డిసిసి అధ్యక్షులు కె.ప్రశాంత్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు లు పంపినీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాసులు గౌడ్

**టీ మీడియా , జులై 25 పెబ్బేరు:**



పెబ్బేరు పట్టణానికి చెందిన బాలేశ్వరమ్మ బిచ్చన్న 33000 రూపాయల పెబ్బేరు మండలానికి చెందిన. సుగురు గ్రామానికి చెందిన తెలుగు లక్ష్మమ్మ రాముడు.100, 000 లక్ష రూపాయలు పంపిణీ చేయడం జరిగింది బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాసులు గౌడ్ చేతుల మీదుగా బాల్లీశ్వరమ్మకు. లచ్చమ్మకు ఇవ్వడం జరిగింది హాస్పిటల్ ఖర్చు నిమిత్తం వ్యక్తు చెక్కు లు పంపిణీ చేయడం జరిగింది .పెబ్బేరు నివాసి అయిన బాలేశ్వరమ్మ మండలానికి సంబంధించిన సూగూరు లచ్చమ్మకుహాస్పిటల్ ఖర్చు నిమిత్తం ఇవ్వడం జరిగింది ఎమ్మెల్యే తుడిమేగా రెడ్డి గారికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటే సాగర్ మార్కెట్ డైరెక్టర్లు రామన్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్ నరసింహనాయుడు మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ రణధీర్ రెడ్డి సత్యనారాయణ రెడ్డి రజాక్ నరసింహ బాలరాజు బాబన్నతదితరులు పాల్గొనడం జరిగింది

## విద్యార్థులతో భోజనం చేసిన ఎన్ఎస్యుఐ నాయకులు

**టీ మీడియా, జులై 25, వనపర్తి బ్యూరో :**



వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘ రెడ్డి ఆదేశాల మేరకు ఇంటింటి ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీని బదనాం చేసే పనిలో బిఆర్ఎస్ నాయకులు మంగళవారం రోజు రేవంత్ రెడ్డి చేస్తున్న సంక్షేమ పథకాలు చూసి ఓర్వలేక మూడు నెలల బియ్యం ఒకటే నెలలో ఇచ్చిన రేవంత్ రెడ్డిని ఆ బియ్యం బాగోలేదని పురుగులు పట్టిన బియ్యం ఇస్తున్నారని తెలియని అమాయకులతో టిఆర్ఎస్ నాయకులు చెప్పించి రాక్షసానందం పొందారు విషయం తెలుసుకున్న ఎన్ఎస్యుఐ టీం బాయ్స్ హై స్కూల్లో పనిచేసే లింగమ్మ అనే వంట మనిషిని కలిసి విషయం తెలుసుకొని స్కూల్లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి స్కూల్ లో " విద్యార్థుల తో భోజనం చేస్తూ భోజనం అలా ఉంది అని అడిగితే విద్యార్థులు అందరూ సంతోషంగా భోజనం బాగుంది అని థాంక్ యూ రేవంత్ అన్న థాంక్ యూ మేఘ అన్న అని విద్యార్థులు హర్షం వ్యక్తం చేయడం జరిగింది .పాఠశాల లో మీకు ఏమన్నా బకాయి బిల్లులు ఉంటే ఎమ్మెల్యే ని అడిగి సమస్యను పరిష్కరించు కోవాలని ఇలా బిఆర్ఎస్ నాయకులు చేసే దుష్ప్రచార పనులకు అక్రమాలకు అమాయకులు బలి కావద్దని రేవంత్ రెడ్డి ఇస్తున్న బియ్యం ఎలా ఉన్నాయో ఆరోజు మాట్లాడిన లింగమ్మ అనే వ్యక్తిని అడిగి తెలుసుకొని తెలిసి తేలిక బిఆర్ఎస్ వాళ్లు చేసే దుష్ప్రచారాలకు వారు చెప్పే మాటలకు నమ్మి మోసపోవద్దని వారికి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ నాయకులు లక్కాకుల సతీష్ , పాకనటి కృష్ణ ,లతీఫ్ , ఎస్ . ఎల్. న్ రమేష్ , బ్రహ్మం చారి విభూది నారాయణ , ఎన్ఎస్యుఐ జిల్లా నాయకులు శ్రీకాంత్ , అనిల్ , నరేష్ యాదవ్ , అబ్రార్ , భాను యూత్ కాంగ్రెస్ నాయకులు వాకిటి ఆదిత్య , దిలీప్ గౌడ్ తదుతారులు పాల్గొనడం జరిగింది.

## ఓఎంసీ కేసులో ఐఏఎస్ శ్రీలక్ష్మి పిటిషన్ డిస్మిస్

- సీబీఐ వాదనలను పరిగణలోకి తీసుకున్న హైకోర్టు

**టీ మీడియా, జులై 25,హైదరాబాద్ బ్యూరో:**
ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మికి తెలంగాణ హైకోర్టులో చుక్కెదురైంది. ఓబుళాపురం అక్రమ మైనింగ్ వ్యవహారం కేసులో తనను నిర్దోషిగా ప్రకటించాలంటూ ఆమె హైకోర్టులో రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన ధర్మాసనం శ్రీలక్ష్మి పిటిషన్‌ను కొట్టివేసింది. ఓఎంసీ కేసులో శ్రీలక్ష్మిని న్యాయస్థానం ఇప్పటికే నిందితురాలిగా తేల్చిన విషయం తెలిసిందే. కోర్టు తీర్పుతో ఆమె పాత్రపై సీబీఐ(సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్) విచారణ జరపనుంది.

**సుప్రీంకోర్టు ఆదేశించిన నేపథ్యంలో**
ఓబుళాపురం మైనింగ్ కేసులో ఐఏఎస్? అధికారి వై.శ్రీలక్ష్మి దాఖలు చేసిన డిశ్చార్జి పిటిషన్‌ను 2022 అక్టోబరులో సీబీఐ కోర్టు కొట్టేసింది. దీన్ని సవాలు చేస్తూ ఆమె తెలంగాణ హైకోర్టులో రివిజన్ పిటిషన్?ను దాఖలుచేశారు. గతంలో దీనిపై విచారించిన ఉన్నత న్యాయస్థానం శ్రీలక్ష్మి దాఖలు చేసిన పిటిషన్‌ను అనుమతించింది. ఆమెను కేసు నుంచి తప్పిస్తూ తీర్పును వెలువరించింది. దీంతో సీబీఐ సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం విధితమే. దీనిపై విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం సీబీఐ వాదన




వినకుండా ఉత్తర్వులు జారీచేయడం సరికాదని పేర్కొంది. ఇరుపక్షాల వాదనలను పరిగణనలోకి తీసుకుని తాజాగా విచారణ చేపట్టాలంటూ ఈ పిటిషన్‌ను తిరిగి తెలంగాణ హైకోర్టుకు పంపింది. దీన్ని మూడు నెలల్లో తేల్చాలని సర్వోన్నత న్యాయస్థాను ఆదేశించింది.శ్రీలక్ష్మి పిటిషన్?ను తిరస్కరించిన హైకోర్టు : 2006లో శ్రీలక్ష్మి పరిశ్రమల శాఖ సెక్రటరీగా బాధ్యతలు చేపట్టిన తర్వాతే ఓఎంసీ(ఓబులాపురం మైనింగ్? ) మైనింగ్ లీజ్ వ్యవహారం ముందుకు సాగిందని సీబీఐ తరఫు న్యాయవాది హైకోర్టులో వాదనలు వినిపించారు. ఓఎంసీ లీజులు కట్టబెట్టడానికి ఆమె అన్ని రకాలుగా అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని సీబీఐ(సెంట్రల్? బ్యూరో ఆఫ్? ఇన్వెస్టిగేషన్) హైకోర్టుకు నివేదించింది. ఈ కేసులో ఆరో నిందితురాలైన శ్రీలక్ష్మి వాస్తవాలను తొక్కిపెట్టి మరోసారి ఇక్కడ పిటిషన్ దాఖలు చేశారంటూ తెలంగాణ హైకోర్టుకు సీబీఐ వివరించింది. గతంలో ఇదే కేసులో ఆమె పిటిషన్లను ఈ హైకోర్టు కొట్టేసిందని గుర్తుచేసింది. ఈ విషయాన్ని ప్రస్తుత రివిజన్ పిటిషన్‌లో ప్రస్తావించకుండా మరోసారి పిటిషన్ దాఖలు చేశారని కోర్టు దృష్టికి తీసుకువచ్చింది. ఓఎంసీకి లీజుల మంజూరులో అధికార దుర్వినియోగానికి పాల్పడినట్లుగా స్పష్టమైన ఆధారాలున్నాయని, కింది కోర్టులో విచారణను ఎదుర్కోవాల్సిందేనని తెలిపింది. సీబీఐ తరఫు న్యాయవాది వాదనలను పరిగణలోకి తీసుకున్న హైకోర్టు శ్రీలక్ష్మి పిటిషన్‌ను తోసిపుచ్చింది.ఓఎంసీ కేసులో నిందితులకు బెయిల్ : ఓబుళాపురం అక్రమ మైనింగ్? కేసులో గాలి జనార్దన్? రెడ్డి సహా ముగ్గురికి తెలంగాణ హైకోర్టు కొద్ది రోజుల క్రితమే బెయిల్? మంజూరు చేసింది. గాలి జనార్దన్? రెడ్డి, ఆయన పీఏ(పర్సనల్? అసిస్టెంట్) అలీఖాన్, బీవీ శ్రీనివాస్ రెడ్డి, రాజ్?గోపాల్?కు బెయిల్? ఇచ్చింది. ఈ కేసులో నలుగురికి నాంపల్లి సీబీఐ కోర్టు విధించిన 7 ఏళ్ల శిక్షను సస్పెండ్ చేసింది. దేశం విడిచి వెళ్లరాదని, రూ.10లక్షల పూచీకత్తును సమర్పించాలని షరతు విధించింది.15 ఏళ్ల పాటు పాటు సుదీర్ఘంగా సాగిన ఓబుళాపురం మైనింగ్ కేసులు మే 6న నాంపల్లి కోర్టు తీర్పునిచ్చింది. ప్రధాన నిందితులైన బి.వి.శ్రీనివాస రెడ్డి, గాలి జనార్దన్? రెడ్డి, వి.డి. రాజగోపాల్?, మెఫజ్ అలీఖాన్?లకు ఒక్కొక్కరికి ఏడేళ్ల జైలు శిక్ష, రూ.20వేలు చొప్పున జరిమాన విధించింది. గవర్నమెంట్ ఉద్యోగి అయిన రాజగోపాల్?కు అదనంగా నాలుగు సంవత్సరాలు జైలు శిక్ష, రూ.2వేల జరిమాన విధించింది. ఈ నేపథ్యంలో హైకోర్టు తాజా తీర్పుతో వీరికి ఊరట లభించింది.



## హిందువుల ఐక్యత లక్ష్యంగా పనిచేద్దాం

- రాజవర్ధన్ రెడ్డి హిందూ వాహిని ద్వి రాష్ట్ర అధ్యక్షులు

**టీ మీడియా, జులై 25, వనపర్తి బ్యూరో :**
హిందువులను అందరినీ ఏకాథాటిగా ఒకే నినాదం,ఒకే విధానం.ద్వారా తీసుకొచ్చే సంస్థనే హిందూ వాహిని అని హిందూ వాహిని ద్వి రాష్ట్రాల అధ్యక్షులు రాజవర్ధన్ రెడ్డి అన్నారు.వనపర్తి పట్టణం కేంద్రంలో తరుణి బ్యాంకేక్ట్ హాల్ నందు హిందూ వాహిని ఆధ్వర్యంలో నిర్వహించిన హిందూ ప్రముఖుల సమావేశం లో మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరు కులాలను పక్కకి పెట్టీ మనమంతా ఒక్కటే అనే భావనను చాటిచెప్పే సమయం వచ్చిందన్నారు.అంతే కాకుండా మన వంశపర్యంగా వస్తున్న కులాల వారి వృత్తిని గౌరవిస్తూ పర మతాలకు అవకాశం ఇవ్వకుండా ప్రతి ఒక్కరు నేర్చుకొని మనకంటూ స్థానాన్ని సంపాదించుకోవాలనికేవలం మన దేశ యువత నీ, ఆర్థిక వ్యవస్థ దెబ్బ తీయడానికే కొన్ని శత్రు దేశాలు పన్నిన కుట్రలో భాగంగానే మన యువతను హిందూ అమ్మాయిలను టార్గెట్ చేస్తూ ప్రేమ , బెస్టీ, అనే కొత్త కొత్త పాశ్చాత్య సంస్కృతి పేరిట దగ్గరికి చేసుకొని డ్రగ్స్, గంజాయి,వంటి ఆరోగ్యానికి హానికరమైన వాటిని అలవాటు చేయించి సమాజాన్ని నాశనం చేయాలని కుట్ర పన్నారు. తల్లిదండ్రులు తమ తమ పిల్లలను గమనిస్తూ ఉండాలని వారు చేసే అలవాట్లు,పక్కల తిరుగే వారిని గమనించేలా ఉండాలని లేదంటే హుహించని పరిణామాలు జరగొచ్చు.మన సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ మహిళలలో చైతన్యాన్ని పెంపొందిస్తూ ఇటు సమాజాన్ని అటు పర్యావరణాన్ని కాపాడాల్సిన అవసరం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలనిరాబోయే రోజుల్లో ఎలాంటి యుద్ధాలు వచ్చిన ఆటంకాలు వచ్చిన అందరం ఏకైమై వచ్చి ఎదుర్కొనీ తిప్పి కొట్టే దిశగా మనం ఎదగాలని ఇట్టి సమావేశం ద్వారా ప్రతి ఒక్కరిని కోరుకుంటున్నాను అని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో హిందూ వాహిని తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజర్ ముడుపు యాది రెడ్డి , తెలంగాణ రాష్ట్ర సహ సంయోజక్ హరి చంద్ర రెడ్డి, విభాగ్ కన్వీనర్ అభిలాష్ జిల్లా కన్వీనర్ అరుణ్ గౌడ్,కో కన్వీనర్ లు శ్రీకాంత్, నవీన్ ,పట్టణ కన్వీనర్ నంద ,కో కన్వీనర్ మూర్తి, సంతోష్ , నీలేష్,కార్తీక్ , భరత్,సంతోష్, నికిల్ సాయి ,తదితర జిల్లా పట్టణ హిందూ వాహిని కార్యకర్తలు, కుల సంఘాల నాయకులు ప్రముఖులు పాల్గొన్నారు.

## జువనైల్ హెూం నుంచి ఐదుగురు మిస్..

- మంత్రి సీతక్క సీరియస్

**టి మీడియా, జులై25,హైదరాబాద్:**



సైదాబాద్ జువనైల్ హెూం నుంచి ఐదుగురు బాలలు తప్పించుకుపోయిన ఘటన పట్ల మంత్రి సీతక్క సీరియస్ అయ్యారు. ఈ ఘటనలో విధుల పట్ల నిర్లక్షం వహించిన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని సీతక్క ఆదేశాలు జారీచేశారు. ఈ క్రమంలో ఇద్దరు సుపర్వైజర్లపై వేటు పడింది. సుపరిండెంట్ కు మెమో జారీ చేశారు. జువనైల్ హెూం బాలలు తప్పించుకుపోకుండా అదనపు సిబ్బందిని నియమించాలని మంత్రి సీతక్క ఈ సందర్భంగా ఆదేశాలిచ్చారు.ఇలా ఉండగా, మంగళవారం రాత్రి జువనైల్ హెూం నుంచి ఐదుగురు బాలలు తప్పించుకుపోయారు. ఈ ఘటన పై సచివాలయంలో మంత్రికి జువనైల్ వెల్ఫేర్ శాఖ అధికారులు నివేదిక సమర్పించారు. జువనైల్ వెల్ఫేర్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ చార్వాక్, అసిస్టెంట్ చీఫ్ ప్రొబేషన్ సుపర్వైజర్ నవీన్ ఘటన వివరాలను మంత్రికి వివరించారు. తప్పించుకుపోయిన ఐదుగురు బాలల్లో ముగ్గురు ఆచూకి లభించిందని.. మిగిలిన ఇద్దరు బాలల ఆచూకి కనుక్కునేందుకు పోలీసుల సహయం తీసుకుంటున్నామని మంత్రికి అధికారులు వెల్లడించారు.



## జైలు నుంచి పారిపోయిన సౌమ్య మర్డర్ కేసు దోషి


**టి మీడియా, జులై25 ,కొచ్చి:**
కేరళలో సంచలనం సృష్టించిన సౌమ్య మర్డర్ కేసు మరో సారి తెరపైకి వచ్చింది. ఈ కేసులో దోషిగా తేలి జైలు శిక్ష అనుభవిస్తున్న గోవిందచామి అలియాస్ చార్లీ థామస్ జైలునుంచి తప్పించుకున్నాడు. శుక్రవారం తెల్లవారు జామున కన్నూర్ సెంట్రల్ జైలు నుంచి కనిపించకుండా పోయాడు. అధికారులు రోజూలాగే చెకింగ్ చేస్తుండగా సెల్‌లో అతడు కనిపించలేదు. దీంతో వెంటనే సెర్చ్ ఆపరేషన్ మొదలెట్టారు. కొన్ని గంటల్లోనే అతడు దొరికిపోయాడు. ఓ బావిలో దాక్కున్న అతడ్ని పోలీసులు అదుపులోకి తీసుకుని జైలుకు తరలించారు.

### సౌమ్య కేసు వివరాలు..

కొచ్చికి చెందిన సౌమ్య అనే 23 ఏళ్ల యువతి ఓ షాపింగ్ మాల్‌లో సేల్స్ అసిస్టెంట్‌గా పని చేసేది. 2011, ఫిబ్రవరి 1వ తేదీన ఆమె ఎర్నాకులం నుంచి శోరానుర్ బయలుదేరింది. రైలులోని లేడీస్ కంపార్ట్‌మెంట్‌లో ఒంటరిగా ప్రయాణం చేస్తోంది. కొంతదూరం పోయిన తర్వాత గోవిందచామి ఆ కంపార్ట్‌మెంట్‌లోకి ఎక్కాడు. ఒంటరిగా ఉన్న ఆమెపై దాడి చేసి వల్లతాల్ నగర్ స్టేషన్ దగ్గర కిందకు తోసేశాడు. తర్వాత అతడు కూడా కిందకు దూకాడు. రైల్వే లైనుపైనే ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. తర్వాత ఆమె ఫోన్, పర్సు దొంగలించి పారిపోయాడు. కదలలేని స్థితిలో పడున్న ఆమెను స్థానికులు గుర్తించారు. వెంటనే ఆస్పత్రికి తరలించారు. ఫిబ్రవరి 4వ తేదీన పోలీసులు గోవిందచామిని అరెస్ట్ చేశారు. ఫిబ్రవరి 6వ తేదీన విషాదం చోటుచేసుకుంది. గాయాల కారణంగా సౌమ్య చనిపోయింది. ఈ కేసుకు సంబంధించి 2012లో ఫాస్ట్ ట్రాక్ కోర్టు సంచలన తీర్పు నిచ్చింది. అతడికి మరణ శిక్ష విధించింది. అయితే, 2016లో సుప్రీం కోర్టు గోవిందచామిపై ఉన్న హత్యా నేరాన్ని తోసిపుచ్చింది. అతడి కారణంగానే ఆమె చనిపోయిందనడానికి సరైన ఆధారాలు లేవని పేర్కొంది.

## స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం

**టీ మీడియా, జులై 25, వనపర్తి బ్యూరో :**



వికలాంగులకు రాబోయో స్థానిక సంస్థల్లో చత్తీస్‌ఘడ్, రాజస్థాన్, తమిళనాడు రాష్ట్రాల్లో మాదిరిగా ప్రాతినిధ్యం కల్పించెవిధంగా రాష్ట్ర ప్రభుత్వానికి సిపార్స్ చేయాలని తహశీల్దారు ను శుక్రవారం స్థానిక సంస్థల ప్రాతినిధ్య సాధన కమిటీ ఘణపురం మండలం కన్వీనర్ ఎం ఆర్ కే రాజు ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం కలిసి వినతిపత్రాన్ని అందజేసింది.ఈ వినతిపత్రంలో గ్రామ పంచాయతీలు, మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లలో నామినేటెడ్ సభ్యులుగా వికలాంగులను నియమించాలని విజ్ఞప్తి చేశారు. పాలనా వ్యవస్థలో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా వికలాంగుల అభివృద్ధికి అవసరమైన సంక్షేమ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలవుతాయని ఎమ్మార్వో దృష్టికి తీసుకెళ్ళారు. వికలాంగులు స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం పొందితే, రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లు, వికలాంగుల పెన్షన్లు తదితర పథకాలు కోట ప్రకారం పూర్తిస్థాయిలో వికలాంగులకు అందుతాయని, వికలాంగులు ప్రత్యక్షంగా పాలనా వ్యవస్థలో భాగస్వాములుకావడం వల్ల తమ సమస్యలు అధికారులకు స్పష్టంగా తెలియజేయగలని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం స్థానికసంస్థల ఎన్నికల నిర్వహణకు సన్నాదం అవుతున్నందున తక్షణమే నిర్ణయం తీసుకుని స్థానిక సంస్థల్లో నామినేటెడ్ ద్వారా వికలాంగులను నియమించేవిధంగా రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్స్ చేయాలని స్థానిక సంస్థల ప్రాతినిధ్య సాధన కమిటీ ఎమ్మార్వో ను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థలో వికలాంగుల పాతి నిత్య .సాధన కమిటీ జిల్లా కన్వీనర్ మదిలేట్టి, ఎన్పిఅర్డి ఇండియా వనపర్తి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్, జిల్లా అధ్యక్షురాలు అన్నపూర్ణ, రామ్లి, శాంత, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

